
చెన్నూర్‌లో శివలింగానికి జలాభిషేకం


మందమర్రి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో...

ఘనంగా తొలి ఏకాదశి

దండేపల్లి/చెన్నూర్/నెన్నెల/బెల్లంపల్లిరూరల్/వేమనపల్లి/మందమర్రిరూరల్/జైపూర్/మంచిర్యాల అర్బన్: జిల్లా వ్యాప్తంగా తొలి ఏకాదశి వేడుకలను ప్రజలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. తెల్లవారు జామునుంచే భక్తులు గోదావరినదిలో పుణ్య స్నానాలు ఆచరించి, ఆలయాలకు వెళ్లి దేవతామూర్తులకు అభిషేకం, అర్చన, పుష్పాలంకరణలు చేశారు. చెన్నూర్ శివాలయంలో వర్షాలు సంవృద్ధిగా కురిసి, పాడిపంటలు పండాలని 24గంటల పాటు జలాభిషేకం నిర్వహించారు. భక్తులు ఉపవాస దీక్షలో ఉండి ఆలయాల్లో భజన కార్యక్రమాలు నిర్వహించారు. బెల్లంపల్లిలోని కన్నాల శ్రీ బుగ్గ రాజేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. చంద్రవెల్లిలో శ్రీ అన్నపూర్ణ సహిత సోమేశ్వరాలయంలో పూజలు నిర్వహించి ఎక్కాహం చేపట్టారు. వేమనపల్లిలో ప్రాణహిత నది పుష్కర ఘాట్‌లో ఇసుక తిన్నెలపై శివలింగాలను ఏర్పాటు చేసి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఇళ్లలో మహిళలు పిండి వంటలు చేసి దైవాలకు సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. కుటుంబ సభ్యులతో ఆనందంగా గడిపారు.


దండేపల్లి: రామాలయంలో పూజలు నిర్వహిస్తున్న మహిళలు


నెన్నెల: హనుమాన్ ఆలయంలో భజనలు


చంద్రవెల్లి సోమేశ్వరాలయంలో ఎక్కాహం


విశ్వనాథస్వామి ఆలయంలో ఎమ్మెల్యే పూజలు


నెన్నెల: శుభాకాంక్షలు చెప్పకుంటున్న ముస్లింలు


చెన్నూర్ పట్టణంలోని దర్గా వద్ద ప్రార్థనలు


తాండూర్‌లో...

భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు

భీమారం/నెన్నెల/దండేపల్లి/చెన్నూర్/కోటపల్లి/రామకృష్ణాపూర్/జన్నారం/తాండూర్/మందమర్రిరూరల్/బెల్లంపల్లి/జైపూర్: జిల్లా వ్యాప్తంగా బక్రీద్ వేడుకలను గురువారం ముస్లింలు భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. సంప్రదాయ బద్ధంగా కొత్త బట్టలు ధరించి సమీప మసీదులు, ఈద్గాలకు వెళ్లి సామూహిక ప్రార్థనలు చేశారు. మత పెద్దలు పండగ సందేశాన్ని వినిపించారు. మత సామరస్యాలు వెల్లి విరియాలని అల్లాను ప్రార్థించారు. పేద వారికి సాయం చేయడం వల్ల శుభాలు కలుగుతాయని బక్రీద్ పండుగ ప్రత్యేకతను మత గురువు చదివి ముస్లింలకు వినిపించారు. అనంతరం చిన్న, పెద్ద తేడా లేకుండా అందరూ కలిసి ఒకరికొకరు ఆలింగణం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కొందరు ముస్లింలు ఇళ్లలో మేకలను కుర్బాని ఇచ్చారు. ఆ కుర్బాని ఇచ్చిన మాంసాన్ని పేద ప్రజలందరికీ పంచి పెట్టారు. పోలీసులు పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రజాప్రతినిధులు, అధికా రులు ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు.


రామకృష్ణాపూర్: ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లింలు


దండేపల్లి: తాళ్లపేట మసీదులో ముస్లింల ప్రార్థనలు


భీమారంలో బక్రీద్ సంబురాల్లో ముస్లింలు


కోటపల్లి: పాల్గొన్న జెడ్పీకో ఆప్షన్ అజ్గర్


మందమర్రిలో శుభాకాంక్షలు తెలుపుతూ..


జన్నారం: పొనకల్‌లోని దర్గా వద్ద...

క్లుప్తంగా

'వాయిదాల పద్ధతి వద్దు.. ఒకేసారి ఇవ్వండి'


మాట్లాడుతున్న శ్రీనివాస్‌రావు

చెన్నూర్: ప్రభుత్వం సీపీఎస్ ఉద్యోగులకు జనవరి 2022నుంచి రావాల్సిన డీఏ బకాయిలను వాయిదాలు లేకుండా ఒకేసారి ఇవ్వాలని తపస్ జిల్లా అధ్యక్షుడు సయింపు శ్రీనివాస్‌రావు అన్నారు. స్థానిక శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బకాయిలను వాయిదా పద్ధతిలో ఇస్తామని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడాన్ని, తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గతంలో సీపీఎస్ ఉద్యోగులకు డీఏ ఏరియర్స్ నగదు రూపంలో వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేశారని గుర్తు చేశారు. ధనిక రాష్ట్రంలో వాయిదాల దుస్థితి ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వం వాయిదా పద్ధతులకు స్వస్తి పలికి, నగదు రూపంలో ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు సింగిరెడ్డి సాంబయ్య, కొట్టె నాగరాజు, జిల్లా కార్యదర్శి తొడె తిరుపతిరెడ్డి, మండల నాయకులు దుర్గం చందు, పిసరి రాజేందర్, నూకల సురేశ్ పాల్గొన్నారు.

నేటితో ముగియనున్న దరఖాస్తు గడువు

బెల్లంపల్లి: ఇళ్ల పట్టాల కోసం దరఖాస్తు చేసుకోవడానికి తుది గడువు శుక్రవారంతో ముగియనుందని బెల్లంపల్లి తహసీల్దార్ మధుసూదన్ ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపాలిటీలో ఇళ్ల పట్టాలు జారీ చేయడానికి ప్రభుత్వం జీవో నెంబర్ 76ను జారీ చేసిందని తెలిపారు. ఆ జీవో ప్రకారం ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని వ్యక్తులు, గతంలో వివిధ కారణాలతో తిరస్కరణకు గురైన వ్యక్తులు ఇతరత్ర సాంకేతిక కారణాలతో పట్టా పొందని వ్యక్తులు చివరి అవకాశంగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

గీతా ప్రశాంతి నిలయంలో ప్రత్యేక పూజలు

శ్రీరాంపూర్: కృష్ణాకాలనీలోని శివాలయం ప్రాంగణంలో గల గీత ప్రశాంతి నిలయంలో గురువారం ఏకాదశిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు ప్రారంభమైనట్లు ఆలయ కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది. ఆగస్టు 28వరకు ఈ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ సందర్భంగా అర్ధ చేతుర్మాస్య మండల దీక్షలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం రోటిగూడకు చెందిన శ్రీహరి మౌన స్వామి చేతుల మీదుగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆలయంలో నిత్యం గీతా పారాయణం, తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. చివరి రోజు ఆగస్టు 28న గీతా హవనయజ్ఞంతో కార్యక్రమం ముగుస్తుందని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

'పద్మశాలీల ఐక్యత చాటేలా సభ్యత్వం చేపట్టాలి'

జైపూర్: రాష్ట్ర ప్రభుత్వానికి పద్మశాలీల ఐక్యత చాటేలా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని అన్ని గ్రామాల్లో 18ఏళ్లు నిండిన పద్మశాలీల కులబాంధవులకు అందించాలని తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు గాదాసు బాపు తెలిపారు. మండల కేంద్రంలో గురువారం పద్మశాలీల సభ్యత్వ నమోదు కార్యక్రమానికి జిల్లా గౌరవ అధ్యక్షుడు గడ్డం సుధాకర్, పద్మశాలి సింగరేణి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చిలువేరు సదానందంతో కలిసి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు బాపు పాల్గొని మాట్లాడారు. పది రూపాయలకే శాశ్వత సభ్యత్వం అందిస్తున్నట్లు తెలిపారు. రాజకీయంగా, ఆర్థికంగా పద్మశాలీలు అభివృద్ధి చెందడానికి అందరం కలిసి కట్టుగా ఐక్యమత్యాన్ని చాటాలన్నారు. అనంతరం జైపూర్ గ్రామంలోని పద్మశాలీలకు సభ్యత్వం అందజేశారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు వేముల మల్లేశ్, ప్రధాన కార్యదర్శి దుస్స భూమన్న, గౌరవ అధ్యక్షుడు కర్నే భూమయ్య, నాయకులు పాల్గొన్నారు.


సభ్యత్వం అందిస్తున్న బాపు, సుధాకర్, సదానందం

కాంగ్రెస్ యూత్ ఆధ్వర్యంలో ఆన్‌లైన్ క్విజ్ రిజిస్ట్రేషన్

కాసిపేట: మండలంలోని కొండపూర్‌యాపలో గురువారం మండల యూత్‌కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ రిజిస్ట్రేషన్‌లు చేపట్టి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. యువతను ప్రోత్సహించడానికి, యువతలో ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా ఆన్‌లైన్ క్విజ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు, యువతకు ఉపయోగపడే విధంగా స్కూటీ, మొబైల్, ల్యాప్‌టాప్‌తో పాటు 40బహుమతులు ఉన్నాయని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా సూచించారు. 76618 99899నంబర్‌కు మిస్డ్ కాల్ ఇచ్చి వచ్చిన లింక్‌తో రిజిస్టర్ కావాల్సిందిగా సూచించారు. కార్యక్రమంలో కనుకుల రాకేష్, ముడిమడుగుల మహేందర్, వేముల కృష్ణ, సిద్ధం తిరుపతి, భీంరావు, మెరుగు శంకర్ తదితరులు పాల్గొన్నారు.


ఆన్‌లైన్ క్విజ్‌పై ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

చెట్లే జీవకోటికి ప్రాణాధారం

భీమిని: చెట్లే జీవకోటికి ప్రాణాధారమని తాండూర్ సీఐ శ్రీనివాస్ అన్నారు. కన్నెపల్లి మండలంలోని పోలీస్‌స్టేషన్ స్థలంలో గురువారం మొక్కలను నాటారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కౌటారపు సత్యనారాయణ, ఎంపీడీఓ రాధాకిషన్, ఎస్సై నరేష్, ఏపీఓ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పుల్లూరి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం

జన్నారం: మండల లయన్స్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని 2023–24సంవత్సరానికి గాను గురువారం జన్నారం మండల కేంద్రంలోని ఆర్‌ఆర్‌ఆర్ కన్వెన్షన్ హాల్లో జిల్లా ఫాస్ట్ గవర్నర్, ప్రొసైడింగ్ అధికారి చిదుర సురేశ్ ఆధ్వర్యంలో నియమించారు. అధ్యక్షుడిగా శెట్టి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శిగా లయన్ వావిలాల రాజేందర్, కోశాధికారిగా లయన్ వెలగందుల సురేశ్‌లను ఏకగ్రీవంగా నియమించినట్లు సురేశ్ తెలిపారు.

మొక్కలు పంపిణీ

బెల్లంపల్లిరూరల్/జన్నారం/వేమనపల్లి/కాసిపేట: హరితహారంలో భాగంగా గురువారం పలు మండల కేంద్రాల్లో సర్పంచులు, కార్యదర్శులు ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని బాధ్యతగా సంరక్షించాలని సూచించారు. మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమని తెలిపారు. హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.

'వచ్చే ఎన్నికల్లో బీజేపీని ఆదరించాలి'

రామకృష్ణాపూర్: మహాజన్ సంపర్క్ కార్యక్రమంలో భాగంగా బీజేపీ నాయకులు గురువారం పట్టణంలోని రామాలయం ఏరియాలో ఇంటింటికీ వెళ్తూ ప్రజలను కలిశారు. కేంద్రంలో మోదీ హయాంలో చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. రాష్ట్రంలోనూ బీజేపీ అధికారంలోకి వస్తే పేద ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేయనున్నట్లు, వచ్చే ఎన్నికల్లో ప్రజలు బీజేపీని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు మహంకాళి శ్రీనివాస్, ఏల్పుల సవ్యనారాయణ, సాయి, బంగారు ప్రసాద్, శ్యాం, లక్ష్మణ్, షారోన్ తదితరులు పాల్గొన్నారు.

'కేసీఆర్‌ను గద్దె దించాలి'

కాసిపేట: కేసీఆర్‌ను అసెంబ్లీ ఎన్నికల్లో చిత్తుగా ఓడించి గద్దె దించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు కొయ్యల ఏమాజి కోరారు. మండలంలోని కాసిపేట, ముత్యంపల్లి గ్రామాల్లో గురువారం ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంచుతూ, కేంద్రప్రభుత్వ పథకాలపై ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి గోవర్ధన్, మండలాధ్యక్షుడు అట్కపురం రమేష్, ప్రధానకార్యదర్శి సంపత్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు.

చెన్నూర్: పట్టణంలో బీజేపీ నాయకులు 16వార్డు పరిధిలోని కొత్తగూడెం కాలనీలో ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సుశీల్‌కుమార్, ప్రధాన కార్యదర్శి చింతల శ్రీనివాస్, గడ్డ మహేశ్, సుధాకర్ పాల్గొన్నారు.


కాసిపేటలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు


వేమనపల్లి: మండల కేంద్రంలో గురువారం ఇంటింటికీ బీజేపీ ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మునిమంద రమేష్, శక్తి కేంద్రాల ఇన్‌చార్జి గణపురం సంతోష్, అల్పకాలిక్ విస్తరక్ సతీష్ పటేల్, బెల్లంపల్లి నియోజకవర్గ కన్వీనర్ సంతోష్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు.


మంచిర్యాలరూరల్(హాజీపూర్): మండలంలో బీజేపీ ఆధ్వర్యంలో గడపగడపకూ బీజేపీ.. ఇంటింటికీ మోదీ నినాదం పేరుతో నిర్వహించే కార్యక్రమాలపై గురువారం హాజీపూర్ మండల కేంద్రంలో మండల సమావేశం నిర్వహించారు. రాబోయే రోజుల్లో బీజేపీ అధికారమే లక్ష్యంగా వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నట్లు బీజేపీ మండల అధ్యక్షుడు బొలిశెట్టి తెలిపారు.

సాయిచంద్‌కు నివాళులు

జన్నారం/చెన్నూర్/మందమర్రిరూరల్/మంచిర్యాల టౌన్/దండేపల్లి: రాష్ట్ర గిడ్డంగుల శాఖ చైర్మన్, ప్రముఖ గాయకుడు సాయిచంద్ మృతిపై కళాకారులు, ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు గురువారం దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సాయిచంద్ అకాల మరణం తీరని లోటన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో సాయించంద్ తన పాటలతో ఉద్యమ స్ఫూర్తిని రగిలించారని కొనియాడారు. మంచి కళాకారున్ని కోల్పోయామని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఆయా కార్యక్రమాల్లో జన్నారంలో ఆదర్శ కళాసమితి అధ్యక్షుడు లింగంపల్లి రాజలింగు, కళాకారులు రాజునాయక్, నర్సయ్య, దండేపల్లిలో గోళ్ల రాజమల్లు, మ్యాడ దయాకర్, గాండ్ల సత్యనారాయణ, రాపెల్లి వసంత్, కర్నాల అనిల్, పడిదం డేవిడ్, వంశీ, సింగం కమలాకర్, కొల్లూరి రవి, పసుపునూటి తిరుపతి, జాడి ప్రేమ్‌సాగర్, నగేష్, మహబూబ్ పాల్గొన్నారు. చెన్నూర్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ అర్చనరాంలాల్ గిల్డా, మున్సిపాల్ వైస్ చైర్మన్ నవాజ్, కౌన్సిలర్లు పాల్గొనగా, మందమర్రిలో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు జంగిలి రవీందర్, సునార్కర్ రాంబాబు, రమేశ్, శిరీశ్ పాల్గొన్నారు.


జిల్లా కేంద్రంలో నివాళులర్పిస్తున్న నాయకులు


చెన్నూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో...


దండేపల్లి: సాయిచంద్ చిత్రపటం వద్ద నివాళి

రక్షణ నియమాలు పాటించాలి

కాసిపేట: గనిలో పని చేసే సమయాల్లో రక్షణ నియమాలు పాటిస్తూ ముందుకు సాగాలని అప్పుడే సంస్థకు, కుటుంబానికి మేలు జరుగుతుందని బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జీఎం హరినారాయణ గుప్తా సూచించారు. ఇటీవల బాధ్యతలు తీసుకున్న గుప్తా గురువారం మందమర్రి ఏరియా కాసిపేట2 గనిని సందర్శించారు. గని ప్లాన్‌లు, పనిస్థలాలను పరిశీలించి పలు సూచనలు, సలహాలు చేశారు. అధికారులు, సూపర్‌వైజర్లు, ఉద్యోగులు సమన్వయంతో రక్షణకు ప్రాధాన్యం ఇస్తూ ఉత్పత్తి సాధించాలన్నారు. ఈ సందర్భంగా మొదటిసారి గని పైకి వచ్చిన రీజియన్ సేఫ్టీ జీఎంను గ్రూప్ ఏజెంట్ రాజేందర్, గని మేనేజర్ లక్ష్మినారాయణ, అధికారులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏరియా రక్షణాధికారి రవీందర్, గ్రూప్ ఇంజనీర్ బస్వరాజ్, గని రక్షణాధికారి సంతోష్‌రావు, సంక్షేమాధికారి భార్గవ్ తదితరులున్నారు.


గనిని పరిశీలిస్తున్న హరినారాయణ గుప్తా

'కాసిపేట2 గని అభివృద్ధిలో మరవలేని పాత్ర'

కాసిపేట: మందమర్రి ఏరియా కాసిపేట2 గని అభివృద్ధిలో గ్రూప్ ఏజెంట్ కుర్మ రాజేందర్‌ది మరవలేని పాత్ర అని గని మేనేజర్ లక్ష్మినారాయణ, ఏరియా రక్షణాధికారి రవీందర్ కొనియాడారు. గనిపై బదిలీపై రామగుండం2 ఏరియా ఓసీ2 ప్రాజెక్టు అధికారిగా వెళ్తున్న రాజేందర్‌ను గురువారం అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అతడి సేవలు కొనియాడారు. కార్యక్రమంలో గని రక్షణాధికారి సంతోష్‌రావు, ఇంజనీర్ రఘు, సంక్షేమాధికారి భార్గవ్, కార్మిక సంఘాల నాయకులు కారుకూరి తిరుపతి, వోడ్నాల రాజన్న, అధికారులు, సూపర్‌వైజర్లు తదితరులున్నారు.

■ బొగ్గుబాయి వార్తలు

వ్యర్థాలతో యంత్రాలు తయారు చేయాలి


యంత్రాలను పరిశీలిస్తున్న జీఎం సంజీవరెడ్డి

శ్రీరాంపూర్: పనికిరాని స్క్రాప్, ఇతర ఇనుప సామగ్రిని తిరిగి వినియోగించి అవసరమైన నూతన యంత్రాలు, పనిముట్లను తయారు చేయాలని శ్రీరాంపూర్ జీఎం సంజీవరెడ్డి సూచించారు. శ్రీరాంపూర్ ఏరియా వర్క్‌షాప్‌లో గురువారం నూతనంగా రూ.15లక్షలతో ఆధునీకరించిన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం వర్క్‌షాప్‌లో యంత్రాల పనితీరును, ఉద్యోగుల పని విధానాన్ని పరిశీలించారు. ఉద్యోగులు స్క్రాప్ నుంచి తయారుచేసిన ఫ్యాన్, గాలిమర యంత్రాలను పరిశీలించి వారిని అభినందించారు. కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ రమేష్ బాబు, వర్క్‌షాప్ డీజీఎం చంద్రశేఖర్ రెడ్డి, సివిల్ డీజీఎం శివరావు, ఫిట్ కార్యదర్శి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎస్టీపీపీలో అధికారుల శ్రమదానం

జైపూర్: మండల కేంద్రంలోని సింగరేణి థర్మల్ పవర్‌ప్లాంటులో గురువారం స్వచ్ఛ పక్వాడ కార్యక్రమంలో భాగంగా అధికారులు శ్రమదానం చేశారు. ఎస్టీపీపీలోని పరిసరాలను శుభ్రం చేసి పిచ్చిమొక్కలు తొలగించారు. ప్రతి ఒక్కరూ వారి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిర్మూలించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్టీపీపీ జీఎం సూర్యనారాయణరాజు, వోఅండ్ఎం చీఫ్ జెన్‌సింగ్, ఏజీఎం సత్యనారాయణప్రసాద్, డీజీఎం సంతోశ్‌కుమార్, రాయమల్లు, కేసా నారాయణరావు, వాసుదేవ మూర్తి, టీబీజీకేఎస్ నాయకులు శ్రీనివాస్, పర్సనల్ మేనేజర్ రామశాస్త్రి, మెడికల్ ఆఫీసర్ మౌనిక, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.


పరిసరాలు శుభ్రం చేస్తున్న అధికారులు

సన్మానం

మంచిర్యాలటౌన్: తెలంగాణ గంగపుత్ర సంఘం మంచిర్యాల పట్టణ కమిటీ డైరెక్టర్‌గా ఎన్నికైన నెన్నెల హేమలతను సంఘం సభ్యులు గురువారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సన్మానించారు. పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్, మహేశ్, వేణుగోపాల్, సంధ్య తదితరులు పాల్గొన్నారు.